విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 15 మార్చి 2025 | 8 పేజీలు

సమసమాజానికి దిక్సూచి కార్ల్ మార్క్స్

సమసమాజానికి కార్ల్ మార్క్స్ దిక్సూచి అని సీపీఐ నాయకులు కొనియాడారు. శుక్రవారం మార్క్స్ 142వ వర్ధంతి సందర్భంగా తిరుపతి సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.

- వార్త మెయిన్ పేజీలో

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలి

విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలి : ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి పిలుపులో భాగంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపును తిరుపతిలో అంబేద్కర్ విగ్రహం వద్ద అమలుపరిచిన నాయకులు విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం చేసే ఆలోచనను విరమించుకుని, స్టీల్ ప్లాంట్ ను సెయిల్‌లో విలీనం చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నేడు కేంద్ర కార్మిక సం ఘాలు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి, సిఐటియు నగర కార్యదర్శి వేణుగోపాలు అధ్యక్షత వహించారు .కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రులు హక్కు విశాఖ ఉక్కు అయినటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్టీల్ ప్లాంట్ కార్మికులు వీరోచితంగా ఏళ్ల తరబడి 1492 రోజులు పోరాటం చేస్తున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాణ త్యాగం ఫలితంగా ఏర్పడిందన్నారు.వెల ఎకరాలు భూములు రైతులు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో పాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఆర్థికంగా,ఉద్యోగ పరంగా వెన్నుముకలా నిలిచిన స్టీల్ ప్లాంట్‌ను బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తోం దన్నారు.ప్రజలు ఆస్తిని కార్పొరేట్ దోపిడీ దార్లుకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోం దన్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకునేది లేద న్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం చేయమని ఎందుకు ప్రకటించడం లేద న్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ప్రైవేటుపరం చేయమని ప్రకటించే విధంగా కృషిచేయాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తిస్థాయి సామర్థ్యంతో నడపాలని, సెయిల్‌లో విలీనం చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు స్వంత ఘనులు కేటాయించాలని డిమాండ్ చేశారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణ కాకుండా పోరాడి కాపదుకుంటామన్నారు. వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కు ను

2

క్రీడారంగంపై ప్రత్యేక దృష్టి

- అందుబాటులోకి క్రీడా మైదానాలు: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుపతి, గొల్లవానిగుంట క్రికెట్ మైదానం అభివృద్ధి పనులను శాప్ చైర్మన్ రవి నాయుడు, మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంక టేశ్వర్ పరిశీలించారు. నగరపాలక

2

పంట పొలాలపై గజరాజు పంజా

విశాలాంధ్ర - గుడిపాల: గత మూడు రోజులుగా మండల వ్యాప్తంగా హల్చల్ చేస్తున్న ఒంటరి ఏనుగు భయభ్రాంతులకు లోను అవుతున్న ప్రజలు అడవికి మరల్చడానికి అటవీశాఖ అధికారులు విశ్వ ప్రయత్నాలు గుడిపాల మండల వ్యాప్తంగా ఒంటరి ఏనుగు ఎపిసోడ్ - 2 తిరిగి ప్రారంభమైంది గత రెండు రోజులుగా ఏనుగుల గుంపు నుండి విడిపోయిన ఒక ఒంటరి ఏనుగు మండలంలోని పల్లూరు పానటూరు చిత్తపార సమీప గ్రామాలలో రెండు రోజులుగా హల్చల్ చేస్తూ పంట పొలాలను నాశనం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంది అటవీ శాఖ అధికారులు ఏనుగును తమిళనాడు అటవీ ప్రాంతానికి మరల్చడానికి

2



తిరుమలలో ఘనంగా...

కుమారధార తీర్థ ముక్కోటి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి వాయవ్యదిశలో వెలసివున్న శ్రీ కుమారధార తీర్థ ముక్కోటి శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కుమారధార తీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తులకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా తీర్థానికి విచ్చేసిన భక్తులకు శ్రీవారి సేవకుల సహకారంతో పాలు, కాఫీ, ఉప్మా, పొంగలి, సాంబారు అన్నం, పెరుగన్నం, పులిహోర, మజ్జిగ, తాగునీరు అందించారు. టీటీడీ విజిలెన్స్, పోలీస్, అటవీ విభాగాలు సమన్వయంతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో అదనపు సిబ్బందిని

2లో



సెయిల్‌లో విలీనం చేయాలి

(మొదటి పేజీ తరువాయి) ప్రైవేటుపరం చేయమని ప్రకటించాలని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటినుండి ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కారు చౌకగా పెట్టుబడిదారులకు అమ్మేస్తుందని విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మి మోడీ మిత్రులైన ఆదానీలకు అంబానీలకు కట్టబెట్టడం కోసమే తీవ్రమైనటువంటి వర్గాలు పన్నుతుందని రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజానీకం అందరూ ఆలోచించి విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకోవడానికి విద్యార్థులు నిరుద్యోగులు యువత మేధావులు కవులు కళాకారులు అందరం ముక్తకంఠంతో ఏకోన్ముఖంగా ఈ పరిశ్రమను కాపాడుకోవడానికి పోరాటం చేయాలని ప్రతి ఒక్కరు విశాఖ ఉక్కు పై స్పందించాలని పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు జీ బాలసుబ్రమణ్యం ఐ ఎఫ్ టి యు నాయకులు వెంకటరత్నం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి ఇచ్చిన పిలుపును రాష్ట్రంలో కేంద్ర కార్మిక సంఘాలు బలపరుస్తూ అన్ని ప్రజా సంఘాలను రాజకీయ పార్టీలను కలుపుకొని రానున్న కాలంలో పెద్ద ఎత్తున విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో 1494 రోజులపాటు పెద్ద ఎత్తున పోరాటం సాగిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో చలనం లేకుండా పోయిందని ఇప్పటికి కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాయ మాటలతో ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకాన్ని మోసపరిచే కార్యక్రమాన్ని సెలవేగంగా అమలుపలుస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకాన్ని కలుపుకొని కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధమవుతుందని అందులో ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చిన్న పెంచలయ్య ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ శివ. కే వై రాజా. బాబు శ్రీనివాసులు మహేంద్ర వెంకటేష్ ఎల్ కె నాయుడు. వెంకటేష్. పార్వతి వాణి అల్లా బకస్ నాగరాజు ప్రజా సంఘాల నాయకులు చలపతి రామకృష్ణఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.సుబ్రమణ్యం, జయచంద్ర,బాలాజీ, బుజ్జి ,నరేంద్ర, చిన్న, మునిరాజా, ప్రసాద్ ,రాము, ఐ ఎఫ్ టి యు నాయకులు అరుణ, గంగా తదితరులు పాల్గొన్నారు.

కుమారధార తీర్థ ముక్కోటి

(మొదటి పేజీ తరువాయి) ఏర్పాటు చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించారు.ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే కుమారధార తీర్థముక్కోటిని దర్శించి, స్నానమాచరించడం భక్తులు ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు.కుమారధార సందర్భంగా మార్గంలో చేసిన ఏర్పాట్లను అన్న ప్రసాదం, ఆరోగ్య విభాగం, అటవీశాఖ, విజిలెన్స్, పోలీసు శాఖ విభాగాధిపతులు పర్యవేక్షించారు. (ప్రాశస్త్యం) వరాహ, మార్కండేయ పురాణాల ప్రకారం ఒక వృద్ధ బ్రాహ్మణుడు శేషాచల గిరుల్లో ఒంటరిగా సంచరిస్తుండే వాడు.శ్రీ వేంకటేశ్వరస్వామివారు ప్రత్యక్షమై "ఈ వయస్సులో చెవులు వినిపించవు, కళ్లు కనిపించవు.. అడవిలో ఏం చేస్తున్నావు" అని ప్రశ్నించారు. యజ్ఞయాగాలు ఆచరించి దైవరుణం తీర్చుకోవాలనే తలంపుతో ఉన్నాను అని వృద్ధుడు బదులిచ్చాడు. అనంతరం స్వామివారి సూచన మేరకు ఈ తీర్థంలో వృద్ధుడు స్నానమచరించగా 19 ఏళ్ల నవ యువకుడిగా మారిపోయాడు. ముసలి వయసు నుంచి కౌమార్యంలోకి మారిపోవడం వల్ల ఈ తీర్థానికి 'కుమార ధార' అనే పేరు వచ్చింది.పద్మ, వామన పురాణాల ప్రకారం దేవలోక సేనాధిపతి శ్రీ కుమారస్వామి రాక్షసుడైన తారకాసురిని సంహారం తరువాత శాపవిమోచనం కోసం ప్రయత్నించాడు. శివుని సూచన మేరకు శేషాచల పర్వాతాల్లోని వృషాద్రిలో తపస్సు చేశాడు. అనంతరం ఈ తీర్థంలో స్నానమాచరించి శాపవిమోచనం పొందాడు. సాక్షాత్తు శ్రీ కుమారస్వామివారు స్నానం చేయడం వల్ల ఈ తీర్థానికి 'కుమారధార' అనే పేరు స్థిరపడింది.

కాంగ్రెస్ పార్టీ ఓబీసీ తిరుపతి జిల్లా చైర్మన్‌గా భాస్కర్ యాదవ్

విశాలాంధ్ర - తడ : ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాలతో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ గా పొట్టింగి భాస్కర్ యాదవ్ ను నియమించినట్లు నియామక పత్రాన్ని అందజేశారు. విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ సాంటి నాగరాజు, ఏఐసీసీ సభ్యులు గిడుగు రుద్రరాజు తెలంగాణ కర్ణాటక స్టేట్ ఇం చార్జ్ నాగరాజు ఫర్వేకర్ శ్రీనివాస నాయక్, తిరుపతి జిల్లా డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ కారు సబరెడ్డి తడ మండల కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగంపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి) సంస్థ పరిధిలోని ఆటోనగర్ నందు స్మార్ట్ సిటీలో భాగంగా గొల్లవానిగుంట క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనులు పరిశీలించి అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మైదానం పనులు దాదాపు పూర్తయ్యాయని, 65 మంది సీటింగ్ సామర్థ్యంతో పెవిలియన్, 315 మంది సీటింగ్ సామర్థ్యంతో గ్యాలరీలు ఉన్నాయని తెలిపారు. అన్ని ప్రాజెక్టుల మొత్తం విలువ 6 కోట్లు ఉండగా, ఇప్పటికే 4.5 కోట్ల పనులు పూర్తయ్యాయని, ఇంకా 1.5 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయాల్సి ఉందని, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు అదనముగా శాప్ నుండి 2 కోట్లు మంజూరు చేస్తామని శాప్ చెర్మన్ తెలిపారన్నారు. మన రూరల్ స్పోర్ట్స్ అయినటువంటి కబడ్డీ, కోకో, వాలీబాల్ వంటివి ఇందులో నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్రికెట్ పిచ్ లను ఈ నెలలోనే అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మిగిలిన పనులు సకాలంలో పూర్తిచేసి శాప్ అథారిటీకి అప్పగించడం జరుగు తుందని తెలిపారు. ఈ మైదానం నుండి వచ్చే ఆదాయాన్ని దాని అభివృద్ధి పనులకు, స్టేడియం నిర్వహణకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ డ్రై స్టోన్ పిచింగ్, వాకింగ్ ట్రాక్, బండ్ లైటింగ్, రైలింగ్, హార్టికల్చర్ అభివృద్ధి పనులు, 3 పిచ్‌లతో కూడిన క్రికెట్ మైదానం, హై మాస్ట్ లైటింగ్, గడ్డి టర్ఫింగ్, డ్రైన్లు, పెవిలియన్ తదితర పనులు సకాలంలో పూర్తి చేస్తాం అన్నారు. మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ స్మార్ట్ సిటీలో భాగంగా ఈ మైదానాన్ని అభివృద్ధి చేస్తున్నామని, నగర వాసులకు అనుకూలమైన ప్రదేశంలో ఈ మైదానం నగర నడి బొడ్డున ఉన్నందున క్రీడ ప్రియులకు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. అతి త్వరలో పనులు పూర్తి చేసి స్పోర్ట్స్ అథారిటీకి అప్పగించడం జరుగుతుందన్నారు.శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ తిరుపతి జిల్లాని క్రీడా హబ్, సంస్కృతిక హబ్, టూరిజం హబ్‌గా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ధృడ సంకల్పంతో ఉన్నారన్నారు. సిఎం ఆదేశానుసారం ఇప్పటికే శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ చొరవతో దాదాపు 80 శాతం పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. గొల్లవానిగుంట క్రీడా మైదానం అందుబాటులోకి వస్తే జిల్లా నుండి ఎంతో మంది క్రీడాకారులను తయారు చేయవచ్చు అన్నారు. ఈ మైదానంలోనే స్థానికులకోసం కబడ్డీ, కోకో, వాలీబాల్ వంటి క్రీడల కొరకు ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ తీసుకొస్తున్నామన్నారు. క్రికెట్ ఆటకు పిచ్ ను సిద్ధం చేస్తామని, త్వరలోనే ఈ మైదానాన్ని సంపూర్తిగా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి నగరపాలక సంస్థ ఎస్ఈ సురేంద్ర, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, స్పోర్ట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గజరాజుని పంజా

(మొదటి పేజీ తరువాయి) చేసిన ప్రయత్నాలు ఫలించలేదు అయితే గురువారం అర్ధరాత్రి మండలంలోని పాపసముద్రం పంచాయతీ అడవి చేను పిల్లారికుప్పం వెప్పాలమానుచేను గ్రామాలలో వరి పంటలను ధ్వంసం చేయడంతో పాటు కొంతమేరకు అరటి చెట్లను మామిడి చెట్లను ధ్వంసం చేసి అడవి చేను చెరువుకు పక్కన గల అటవీ ప్రాంతంలో ఒంటరి ఏనుగు తిష్టవేసింది గతంలో కూడా మండల వ్యాప్తంగా ఒంటరి ఏనుగు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు డిఫైఆర్ఓ ఆనందరెడ్డి బీట్ ఆఫీసర్ ఢిల్లీ రాణి మరియు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఏనుగు కదలికలను గుర్తిస్తూ అటవీ ప్రాంతానికి మరల్చడానికి చర్యలు చేపడుతున్నారు సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రైతులు రాత్రి సమయాలలో పొలాల వద్దకు గాని అటవీ ప్రాంతాలకు గాని వెళ్ళవద్దని ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు పంట నష్టం జరిగిన రైతుల వివరాలు పంట ఏ మేరకు నష్టం జరిగిందో జాబితాను ప్రభుత్వానికి పంపిస్తామని అటవీశాఖ అధికారులు తెలిపారు.

ముక్కంటి సేవలో విశ్వ హిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ దక్షిణప్రాంత అధ్యక్షులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విశ్వ హిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ దక్షిణప్రాంత అధ్యక్షులు నందిరెడ్డి సాయి రెడ్డి శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం శ్రీకాళహస్తికి విశ్వ హిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ దక్షిణప్రాంత అధ్యక్షులు నందిరెడ్డి సాయి రెడ్డి విచ్చేసి శ్రీకాళ హస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు. తదుపరి విశ్వ హిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలుతో సనాతన ధర్మం, దేవాలయాలు పైన జరుగుతున్నా దాడులను ఎలా ఎదుర్కోవాలో మార్గనిర్దేశం చేసారు. హిందువులు అంతా సంఘటితం అవ్వాలి అని, అప్పుడే సనాతన ధర్మ రక్షణ సాధ్యం అవుతుంది అని సూచించారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ శ్రీకాళహస్తి కార్యదర్శి శశాంక్ గూడూరు, జిల్లా బజరంగ్‌దల్ సంయోజక్ శాండిల్య, బజరంగ్‌దళ్ కార్యకర్తలు సతీష్, లోకేష్, హేమంత్, విశ్వహిందూ పరిషత్ నాయకులూ కిరణ్, శ్యామ్ పాల్గొన్నారు.

సప్త వర్ణాల శోభితమైన పండుగ హోలీ

విశాలాంధ్ర - పూతలపట్టు: మండలంలోని ప్రజలు పిల్లలు పెద్దలు అని తేడా లేకుండా జరుపుకునే పండుగను హోలీ అంటారు, వసంత శోభ వెల్లివేరిచే వేడుక రంగుల కేలి శుభాకాంక్షలు, చెడుపై మంచి సాధించి విజయానికి ప్రత్యేకంగా జరుపుకునే పండుగ హోలీ, రంగుల పండగ రోజున మన జీవితంలో నుండి చెడు తొలగిపోయి మంచి జరగాలని కోరు కుంటున్నాం, రంగుల పండగ హోలీ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. దేశవ్యాప్తంగా అందరూ జరుపుకునే హోలీ పండుగ మన జీవితంలో కొత్త రంగులు నింపాలని కోరు కుంటున్నాం, వసంతకాలంలో మన ఆరోగ్యం కోసం నిర్వహించుకునే హోలీ పండు గను రసాయనాలు ఉపయోగించి కలుషితం చేయవద్దని ఈ సందర్భంగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా, కామ దహనం చేసి రంగులు చల్లుకొని ఆనందం పంచుకొని అందరూ సుఖసంతో షాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం హోలీ

ఉత్సాహంగా హోలీ పండగ సంబరాలు

విశాలాంధ్ర - పాకాల: పాకాల మండలంలోని ప్రజలు హోలీ పండుగను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. శుక్రవారం హోలీ పండుగను పురస్కరించుకొని మహిళలు, యువత, చిన్న పిల్లలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ అత్యంత ఉత్సా హంగా గడిపారు. రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరిం తలు కొడుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఇక చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గ్రామాలలోని మహిళలు సైతం పెద్ద ఎత్తున హోలీ వేడుకలు జరుపుకొని ఆనందంగా గడిపారు.

టెండరు నోటీసు

పంచాయతీ రాజ్ క్వాలిటీ అసురన్స్ & క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్, తిరుపతి ఆఫీసునకు ఏప్రిల్: 2025 నుండి మార్చి: 2026 వరకు బాడుగ వాహనము కావలెను. టెండరులో పాల్గొనదలచిన వారు ఈ క్రింద చిరునామాను సంప్రదించగలరు.

షెడ్యూల్ అప్లికేషన్ తీసుకొను తేదీ : 15-03-2025 నుండి 26-03-2025 సాయంత్రం 3.00గం.ల వరకు
షెడ్యూల్ చివరి తేదీ : 28-03-2025 మధ్యాహ్నం 4.00గం.ల వరకు
షెడ్యూల్ తెరచు సమయం : 28-03-2025 తేదీ మ. 4.00గం.ల తరువాత

అడ్రస్: డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ QA&QC(PR)
సబ్ -డివిజన్, చెన్నారెడ్డి కాలనీ, తిరుపతి- 517501,
సెల్ నెం.: 9493373579

Deputy Executive Engineer
QA&QC (PR)
Sub-Division, Tirupati.

పోతుగుంట మోహన్ సాయికి అండగా ఉంటాం

- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి భరోసా..

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : యుఎస్‌ఏ లోని మెమ్ఫిస్‌లో కాల్పులకు గురైన పోతుంగుంట మోహన్ సాయికి కుటుంబాన్ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరామర్శించి అండగా ఉంటామని భోరోసా కల్పించారు. ఎమ్మెల్యే బొజ్జల మెమ్ఫిస్, టెనస్సీ, యుఎస్ఎలో కాల్పులకు గురై తీవ్రంగా గాయపడిన పొతుగుంటకు మోహన్ సాయి పూర్తి సహాయాన్ని అందించనున్నట్లు తెలిపారు. గోవిందవరం పంచాయతీ, ఏర్పేడు మండలం, శ్రీకాళహస్తి నియోజక వర్గానికి చెందిన మోహన్, గురువారం రాత్రి 11:30 గంటల సమయంలో తన మిత్రుడి కారులో ఉన్నప్పుడు దాడికి గురయ్యారు. మెమ్ఫిస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ నివేదికల ప్రకారం, మోహన్ కారు ముందు సీట్లో ఉండగా ఒక దుండగుడు కార్ వద్దకు చేరుకొని ముం దు ప్రయాణికుడు విండో ద్వారా రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు, దీంట్లో మోహన్ భుజం, పై చేతికి బుల్లెట్లు తగిలాయి. అయినప్పటికీ, గాయాలతో ఉన్నా మోహన్ వెంటనే కారును నడిపి హైలాండ్‌లోని వాలెరో గ్యాస్ స్టేషన్‌కు చేరుకొని 911కు కాల్ చేశాడు. అత్యవసర సేవలు చేరుకొని మోహన్‌ను ఆసుపత్రికి తరలించారు, ప్రస్తుతం అతను తీవ్ర పరిస్థితిలో ఉన్నాడు. ఇదిలా ఉండగా, గోఫండ్‌మీ.కామ్ ద్వారా సుజనా పరమ్ ప్రారంభించిన నిధుల సేకరణలో మోహన్‌కు భారీ స్థాయిలో ఆర్థిక సహాయం అందుతోంది. తన భావోద్వేగపూరిత పోస్ట్‌లో, ఇలాంటి అనూహ్య ఘటన మా కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది, మేము తక్షణ సహాయానికి అవసరం అని ఆమె పేర్కొన్నారు. ఇప్పటివరకు 15,000 డాలర్ల నిధులు సేకరించ బడ్డాయి. ఈ ఘటనపై సమా చారం అందుకున్న వెంటనే, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మోహన్ కుటుంబాన్ని వ్యక్తిగతంగా సంప్రదించి, పూర్తి మద్దతును ప్రకటించారు. మోహన్ చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని అందించ డమే కాకుండా, ప్రభుత్వ మద్దతును కూడా తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్ఆర్ఐ సభ్యులు, మోహన్ సన్నిహితుల ద్వారా అతని ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మోహన్‌కు అత్యుత్తమ వైద్యం అందించడం తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ విషయంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తన ట్విట్టర్, ఎక్స్ ఖాతాలో ఒక ట్వీట్ చేశారు. "మోహన్ సాయి పొతుగుంట ఆరోగ్య పరిస్థితి గురించి మేము తీవ్రంగా కలత చెందుతున్నాము. అతనికి మేము అవసరమైన అన్ని సహాయ చర్యలు తీసుకుంటాము. నేను వ్యక్తిగతంగా వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ప్రభుత్వ మద్దతు కూడా పొందేందుకు కృషి చేస్తాను. మోహన్ త్వరగా కోలుకోవడం కోసం ఉత్తమ వైద్యం అందించడానికి కట్టుబడి ఉన్నాము. మా ఎన్ఆర్ఐ బృందం అతని ఆరోగ్య పరిస్థితిని సమీక్షిస్తూ ఉంటుంది. మోహన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రస్తుతం మెమ్ఫిస్ పోలీస్ శాఖ ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తోంది. నిందితుల గురించి ఇంకా సమాచారం లేదు, మరిన్ని వివరాలు రాబోయే రోజులలో వెల్లడి కానున్నాయి.

జన సైనికుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : 2014లో ప్రారంభమైన జనసేన పార్టీ ఇవాళ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నామని జన సైనికులు హేమంత్ కుమార్, మా భాష తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గ కేంద్రం సూళ్లూరుపేట పట్టణంలో పార్టీ జండా ఆవిష్కరణతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం అర్ అండ్ బి బంగ్లా వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, రక్తదానం చేయాలన్న మహత్తరమైన సంకల్పాన్ని జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. తదుపరి, మధ్యాహ్నం 12 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, అందులో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. మా నాయకుడు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా ఉన్న ఈ సంతోషకర సందర్భంలో, ఆయనను రాష్ట్రంలోనే కాదు, దేశంలో అత్యున్నత స్థానంలో చూడాలని మేమందరం ఆశిస్తున్నామని మా భాష తెలిపారు.ఈ వేడుకను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆవులు రమణ, షేక్ మాభాష, హేమంత్ కుమార్ శర్మ, నక్క హరిబాబు, ఆవుల దాస్, శంకు సురేష్, వల్లూరు రాజా, రామగిరి రేవంత్, సూరి, నెల్లూరు తేజ, వీర మహిళ పద్మజ, బిజెపి నాయకురాలు బెజవాడ విజయమ్మ, అతిధులు పాల్గొన్నారు

హోలీ సంబరం..

ఓ విద్యార్థి జీవితాన్ని బలికొంది

విశాలాంధ్ర - తడ: విద్యార్థులతో హెూలీ సంబరాలు జరుపుకునేందుకు రంగు పౌడర్లు తెస్తూ రోడ్డు ప్రమాదంలో త్రిబుల్ ఐటీ విద్యార్థి ప్రాణాలు బలి తీసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. తడ సమీపంలోని శ్రీ సిటీ త్రిబుల్ ఐటీ కళాశాలలో బీటెక్ చదువుతున్న ప్రత్యూష అనే విద్యార్థి తోటి విద్యార్థులతో కలిసి శుక్రవారం హెూలీ సంబరాలు జరుపుకోవడం కోసం ఐఐఐటీ కళాశాల స్కూటీ లో సూళ్లూరుపేటకు వెళ్లి రంగు పౌడర్లు తెస్తూ అక్కంపేట సమీపంలోని జోడు చెరువుల వద్ద వెనుక వైపు వస్తున్న కంటైనర్ లారీ ఢీకొనడంతో లారీ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న తడ ఎస్ఐ కొండప్ప నాయుడు విద్యార్థి వద్దనున్న ఐడెంటి కార్డు ద్వారా వివరాలు సేకరించగా మృతి చెందిన విద్యార్థిది కర్ణాటక రాష్ట్రం మైసూరు,మాండ్యా కి చెందిన ప్రత్యూష్ శ్రీసిటీలోని త్రిబుల్ ఐటీ కళాశాలలో బీటెక్ 2వ సంవత్సరం చదువుతున్నట్లు గుర్తించి సమాచారం అందించగా త్రిబుల్ ఐటీ కళాశాల విద్యార్థులు అక్కడికి చేరుకుని ఇంతసేపు మాతో పాటు ఉన్న ప్రత్యూష ఇక లేడని తెలియడంతో స్నేహితులు కన్నీరు మున్నీరు అయ్యారు. తడ పోలీసులు ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - సత్యవేడు: గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు అందాల్సిన 47 నెలల పెండింగ్ వేతనాల కోసం మార్చి 17వ తేదీన నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో చలో విజయవాడ కార్యక్ర మంపై గ్రీన్ అంబాసిడర్ కార్మికులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రీన్ అంబాసిడర్ కార్మికులతో పనులు చేయించుకుని వేతనాలు మంజూరు చేయకుండా కుచ్చు టోపీ పెట్టిందన్నారు.దీంతో కార్మికుల పలువురు వీదినపడ్డారన్నారు.ఈ నేపథ్యంలో పెండింగ్ వేతనాలు మంజూరు కోసం చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.గతంలో గ్రీన్ అంబాసిడర్ వేతనాలు కోసం మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులకు ఎన్నో వినతలు ఇచ్చిన ప్రయోజనం లేకపోయింది అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు వేతనాలు సర్దుబాటు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించిన కింది స్థాయి అధికారులు అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు.పీఎఫ్, ఈఎస్ ఐ సౌకర్యాలు లేకుండా కార్మికులు అనారోగ్యం పాలవుతున్న కార్మి కుల పట్ల బాధితరహితంగా వ్యవహరి స్తున్న తీరు సరికాదు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల యొక్క కష్టాలను గుర్తించి వారి జీతాలు ఇప్పిం చాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్మికులు మున స్వామి,శేఖర్ సుబ్రమణి,గోవిందమ్మ, లోకమ్మ,జలంధర, తిరుపతి కుమార్, సుబ్రహ్మణ్యంరాజారామ్, మునస్వామి, రవితదితరులుపాల్గొన్నారు.

మూడవరోజు కొనసాగిన నిరాహార దీక్ష

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య సారథంలో జరుగుతున్న ఇంటి స్థలాల పోరాట రిలే నిరాహార దీక్ష మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కణమనంబేడు రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ లో 252,253,254,ఉన్న భూమి ఆక్రమణకు గురైంది. గ్రామంలో ఉన్న నిరుపేదలకు అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గత మూడు నెలలుగా సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్య వైఖరితో రిలే నిరాహార దీక్షతో సాధించడానికి సమయం ఇదేనన్నారు. ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు దీక్ష కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు ప్రజా దర్బార్

విశాలాంధ్ర - పెనుమూరు: మండలం. మండల కేంద్రంలోని పెనుమూరులో నేడే ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ఎంపీడీవో నేల కంటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికదా శనివారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయమునకు జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్.వి.ఎం. థామస్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల సమస్యలను అర్జీల రూపంలో వారి ఫోన్ నెంబర్ ఆధార్ నెంబర్ నమోదు చేసి అందజేయవలనని తెలిపారు. కార్యక్రమానికి అధికారులు అనధికారులు రాజకీయ నాయకులు సమస్యలు ఉన్నటువంటి ప్రజలు అందరూ పాల్గొని ప్రజా దర్బార్ను జయప్రదం చేయాలని కోరారు.

పోలీసు లాంచనాలతో ఏఎస్ఐ గురుస్వామి అంత్యక్రియలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: చిత్తూరు జిల్లా కార్వేటి నగరం మండలం లోని ఆర్.కె.వి.బి. పేట గ్రామానికి చెందిన ఏ ఎస్ ఐ గురుస్వామి కి అంత్యక్రియలు శుక్రవారం పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. తిరుపతి జిల్లా వడమాల పేట పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ గురుస్వామి విధులు నిర్వహిస్తున్నారు. ఆయన విధుల నిర్వహణ భాగంగా వెళ్లి వస్తుండగా బుధవారం యాక్సిడెంట్ అయ్యి మృతి చెందారు. కార్వేటి నగరం మండలం ఆర్ కె వి బి పేట స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియలకు పోలీస్ ఉన్నతాధికారులు, పుత్తూరు డి ఎస్ పి రవికుమార్ హాజరై నివాళులర్పించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సీఐ, ఎస్సై, పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా గణిత స్థిరాంకంపై జూ డే

విశాలాంధ్ర - కార్వేటినగరం : వృత్తపరిధికి, వ్యాసానికి గల నిష్పత్తి గణిత స్థిరాంకం అంతర్జాతీయ(పై) జూ డే 3.14....మార్చి 14వ తేదీ డీ.ఎం.పురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.పై విలువ అంతం కానీ ,ఆవర్తనం కానీ కానటువంటి దశాంశ విలువ అని ఒక మనిషి ఆపకుండా పై విలువ 6.4 బిలియన్ స్థానాలు చెప్పాలంటే 133 సంవత్సరాలు పడుతుందని గణిత ఉపాధ్యాయులు రంజిత్ పై స్థిరాంకం గూర్చి తెలిపారు.వృత్త పరిధికి వ్యాసానికి గల నిష్పత్తి జూ అని విద్యార్థులు స్కూల్ బ్యాగ్‌లు, భోజన ప్లేట్ ల సాయంతో ప్రదర్శన చేశారు.1737 సంవత్సరం లో ఆయిలర్ ఈ స్థిరాంకాన్ని ఉపయోగించారని మన ఆర్యబట్ట పై(జూ) కి కచ్చిత విలువ ముందే చెప్పారని తెలిపారు.గణిత స్థిరంకాలలో పై కి ప్రత్యేక స్థానం ఉందని నిజ జీవితంలో కూడా మంచి అంతం కాకూడదు చేదు ఆవర్తనం కారాధనే నైతిక విలువని భోధిస్తుందని వివరించారు.ఈ సందర్భంగా వ్యాయామ సంచాలకులు తిరుమలరాజు తన కుమారుడు రూపేష్ జన్మదినోత్సవం సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు భోజనం,స్వీట్ల పంపిణీ చేశారు.15 దశాంశస్థానాల వరకు పై విలువని విద్యార్థులు ప్రదర్శించారు.కార్యక్రమం లో గణిత ఉపాధ్యాయులు రంజిత్ కుమార్,వ్యాయామ సంచాలకులు తిరుమలరాజు,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

రజని కుటుంబాన్ని ఆదుకోండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: బుచ్చినాయుడు కండ్రిగ మండలం వెస్ట్ వరత్తూరు సమీపం లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెం దిన శ్రీకాళహస్తి మండలం రామాపురం గిరిజన కాలనీకి చెందిన రజని కుటుంబాన్ని ఆదుకోవాలని దళిత, యానాది సంఘం నేత లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు శు క్రవారం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రి వద్ద రజని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రమణ, సుబ్బరామయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఒకరు మరణించడం ఇద్దరికి గాయాల పాలవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నేతలు జనమాల గురవయ్య, రొడ్డ గోపి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు చారుశీల, యానాది సంఘం రాష్ట్ర అధ్య క్షులు చందమామల కోటయ్య, బత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కడివేటి పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు ప్రగతి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ జన్మదినంసందర్భంగా బాలాజీ నగర్ లోని ప్రగతి సేవా సంస్థ ఆఫీస్ నందు కేక్ కట్ చేసి అనంతరం 50 మంది మహి ళలకు చీరలు, వెజిటబుల్ బిర్యాని పంపిణీ చేయడం జరిగింది. తదుపరి పూల తోట గిరి జన కాలనీకి చెందిన ప్రమీలమ్మకు జీవనో పాధిని కల్పించాలన్న సదుద్దేశంతో కుట్టు మిషన్ అందించడం జరిగింది. ఈ సంద ర్భంగా కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలను మా ప్రగతి కుటుంబ సభ్యులు అంతా కలిసి ఎంత ఘనంగా ఏర్పాటు చేయడం చాలా సంతోషదా యకమని పేర్కొన్నారు. ఈ వేడుక నాకు కాదు మన సంస్థకు జరిగినట్లు భావిసు న్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి ధనుంజయ్ రెడ్డి, సెక్రెటరీ జి చంద్రశేఖర్, ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు, ప్రగతి కుటుంబ సభ్యులు, మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వేసవి తీవ్రత దృ ష్ట్యా పాదచారులు దాహార్తి తీర్చేందుకు బంగా రమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘం చలివేంద్రం ఏర్పాటు చేశారు. శుక్రవారం బంగార మ్మ కాలనీ యం దు "బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘం" వారి ఆధ్వర్యంలో వేసవి తీవ్రత దృష్ట్యా పాదచారులు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సంఘనాయకులు తెలిపారు. సం ఘ అధ్యక్షులు వనమాలి నాయుడు మాట్లా డుతూ మండుటెండలను దృష్టిలో ఉంచుకొని పాదచారుల దాహార్తిని తీర్చటానికి ము దుకు వచ్చిన సంఘ సభ్యులను అభినం దించారు. వేసవి వేడి గాలులకు వడదెబ్బలు తగిలే అవ కాశం ఉన్నందున అందరూ జాగ్రత్తలు తీసుకో వాలని, ముఖ్య కూడళ్లతో పాటు రద్దీగా ఉండే ప్రదేశాలలో సేవ చేయా లనుకు నే దాతలకు చలివేంద్రం ప్రతి ఒక చక్కటి అవకా శమని, ప్రతీ ఒక్క రూ ఏదో ఒక రూప ంలో సేవ చెయ్యాలని, మానవ సేవే మాధవ సేవని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎన్. వనమాలి నాయుడు, ఉపాధ్యక్షులు ఎం.మ నోహర్, ప్రధాన కార్య దర్శి కె.శ్రీనివాసులు, కోశాధికారి పి.మాధవ య్య, కార్యవర్గ సభ్యులు బి.సోమశేఖర్ నాయుడు, పి.లీలా మోహన్, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడులో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నేతలు,కార్యకర్తలు ఘనంగా జరుపు కున్నారు.శుక్రవారం జనసేన నాయకుడు కానాల బాలమురళీకృష్ణ ఆధ్వర్యంలో జనసేన సైనికులు 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో సత్యవేడు పట్టణం నేతాజీ రోడ్డు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణుల మధ్య జనసేన నాయకుడు బాల మురళీకృష్ణ పార్టీ జెండాను ఎగురవేశారు.అనంతరం కేక్ ని కట్ చేసి పుర ప్రజలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా జనసేన నాయకుడు బాలముర ళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం దిశగా పార్టీ ముందుకు వెళ్తుందన్నారు.పార్టీ స్థాపించి 12 సంవత్సరాలు పూర్తయిన ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తున్నామ న్నారు.తమ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజలే దేవుళ్ళు,దేశమే దేవాల యంగా భావిస్తూ పార్టీని ముందుకు నడిపిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఇందులో జనసేన సైనికులు ప్రతి ఒకరు భాగస్వాములు కావడం గర్వించదగ్గ విషయమన్నారు.ముఖ్యంగా సత్యవేడు నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి సాయి శక్తుల కృషి చేస్తామన్నారు. జనసేనపార్టీపై రాష్ట్రంలో ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు.జనసేన పార్టీ జన సేవకే ఆవిర్భవించింది అన్నారు.పార్టీని ఇంకా పటిష్టం చేయడానికి జనసేన సైనికులు అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సత్యారాయల్ టీఎస్ కుమార్ ఎల్మె రాజేష్,దినకరన్,ఆదికేశవ, పలువురు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: గత ఐదు సంవత్సరాలుగా పాఠశాలలో విద్యనభ్యసించి నేడు పాఠశాల విడిచి వెళు తున్న పది విద్యార్థులు అందరూ పరీక్షలలో వంద శాతం సాధించి కళాశాల విద్యలోకి ప్రవేశించాలని ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్ హితోపదేశం చేశారు మండలంలోని కల్లివెట్టు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా 10వ తరగతి విద్యార్థులకు సరస్వతి పూజ తో వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భం గా ప్రధానోపాధ్యాయుడు, మాట్లాడుతూ ఈ నెల 17 తేదిన జరగనున్న పదవ తరగతి పరీక్ష జరగనున్నాయి ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చు అని వెల్లడించారు. ఈ పాఠశాలలో ఆరవ తర గతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు ఐదు సంవత్సరాలు చదువును పూర్తిచేసుకుని ఉన్నతమైన చదువులకి వెళ్లడానికి ప్రధాన పునాది. పదో తరగతి పరీక్షలలో విజయం సాధించాలని విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయు డు యువశ్రీ మురళి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల పరీక్షలు నిర్భయంగా పండుగ వాతావరణంలో రాయాలని సూచిం చారు పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు,పాఠశాల దశ చాలా కీలక మైనది ఉన్నత లక్ష్యాలను ఛేదించే దుకు సాధించుటకు పదవతరగతి మొదటి మెట్టు, కల్మషం ఎరగని ఈ విద్యార్థి దశలో కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి మార్కులు సాధించవచ్చున్నారు. అనంతరం ఉపాధ్యా యుల బృందం ఒక్కొక్కరు విద్యార్థులకు మనోస్థైర్యాన్ని పురికొల్పే విధంగా గత ఐదు సంవత్సరాలుగా పాఠశాలలో చదివి నేడు పాఠశాల విడిచి వెలుతున్నా అందరూ పరీక్షలలో విజయం సాధించి కళాశాల విద్య లోకి ప్రవేశించాలని ఆకాంక్షించారు భవిష్య త్తులో మంచి ఉన్నత చదువులు చదివి ప్రయో జకులై తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు పలికారు. సరస్వతి పూజకు విద్యార్థులు సాం ప్రదాయ బద్ధమైన వస్త్రధారణతో సరస్వతి పూజలో బ్రాహ్మణోత్తమ శ్లోకాలతో సరస్వతి అనుగ్రహం పొందుకున్నారు.ఈ సందర్భంగా పది విద్యార్థులకు పరీక్షల సామాగ్రి ప్యాడ్, పెన్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయ బృందం సురేష్ బాబు, నాదెండ్ల మురళి, ఒబ్బుదేవి ప్రసాద్, వేణుగోపాల్, దాసు, మాధవీలత, దేవేంద్ర, లక్ష్మయ్య, జగన్నాథం, దీపిక తదితరులు పాల్గొన్నారు.

మోహినీ అవతారంలో శ్రీ అళఘనాథ స్వామి

విశాలాంధ్ర - గూడూరు: పట్టణంలోని శ్రీ అళఘనాథ స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు మోహిని అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు పట్టణ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు లక్ష్మీ జయంతి సందర్భంగా మహిళల చే సామూహిక కుంకుమ పూజ నిర్వ హించారు భక్తులు స్వామివారి పూజా కార్యక్ర మాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్ట ణం భాస్కరపేటలో గల పురపాలక ఉన్నత పాఠశాలలో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం పదవ తరగతి విద్యా ర్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ నేతలు మాట్లా డుతూ క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. జీవితమంటే ఎన్నో సవాళ్లతో కూడుకుని ఉంటుందన్నారు. ఎదురయ్యే ప్రతి పరిస్థితిని సమయస్ఫూర్తితో అధిగమిస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఉద్బోధించారు. విద్యార్థి దశలో ఏకాగ్రతను సడలించే ఎన్నో పరిస్థితులు ఎదురవు తాయని వాటిని ఎదుర్కొని నిలబడినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. పదో తరగతి పరీక్షలు కీలకమని విద్యార్థులు పరీ క్షలు బాగా రాయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ , రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నెల రవి , శ్రీకాళహస్తి నియోజ కవర్గం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోబాకు లక్ష్మణ్ , కయ్యూరి సాయి చరణ్ , సంగంపల్లి సురేష్, చోటు, కయ్యూరి తులసి, కయ్యూరి కిరణ్, టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు క య్యూరి శశి, శ్రీకాళహస్తి మండలం టీఎన్ఎస్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఢిల్లీ, దినేష్, చందు, పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు

విశాలాంధ్ర - తొట్టంబేడు: తిరుపతి జిల్లా పరిధిలో ఆరు వెనుకబడిన తరగతుల వసతి గృహాల్లో సుమారు రూ.15లక్షలతో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేశారు. ఈ ఆర్వో ప్లాం ట్లను శుక్రవారం ప్రారంభించారు. తిరుపతి జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారిగా సాధు చంద్రశేఖర్ ఉన్న సమయంలో బీసీ బాలికల కళాశాల వసతి గృహం (తిరుపతి), ప్రి మెట్రిక్ బీసీ బాలికల వసతి గృహం (తిరు పతి), ప్రి మెట్రిక్ బీసీ బాలికల వసతి గృహం (తొట్టంబేడు), బీసీ బాలికల కళాశాల వసతి గృహం (శ్రీకాళహస్తి), బీసీ బాలికల కళాశాల వసతి గృహం (చంద్రగిరి), బీసీ బాలికల వసతి గృహం (చంద్రగిరి)లో తిరుపతి నగరం ముత్యాలరెడ్డిపల్లిలో గల కెన్ ఫిన్ హోమ్స్ వారు కెనరా బ్యాంకు వారి సహకారంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద మేనేజరు బాలచంద్రారెడ్డి సహకారంతో సుమారు రూ. 15లక్షలతో ఈ ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఈ ఆర్వో ప్లాంట్లు ప్రారంభోత్సవం సందర్భంగా కెన్ ఫిన్ హోమ్స్ మేనేజరు బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ చదివే విద్యార్థులకు శుద్ధ జలం అందివ్వాలనే ఆశయంతో ఈ ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్లాంట్లు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చి సహకరించిన విశ్రాంత జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సాధు చంద్రశేఖర్ కు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో కెన్ ఫిన్ హోమ్ డిప్యూటీ మేనేజరు ప్రసాద్, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారిణి జ్యోత్స్న, ఏబీసీడబ్ల్యూవో లక్ష్మీనారాయణ, వసతి గృహాల వార్డెన్లు ఎన్.విజయకుమారి, శ్రీలక్ష్మి, మాలతి, రాధారాణి, ఫహమదున్నీసా తదితరులు పాల్గొన్నారు.

అభయ శంకరుని ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లో వెలసి ఉన్న అభయ శంక రుని ఆలయమునందు శుక్రవారం పౌర్ణమి సందర్భంగా స్వామివారికి వేద పండితులచే ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి పార్లమెంటు ప్రధా న కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రుద్రాక్ష మాలలతో స్వామివారికి అలంకరించారు. భక్తులు అత్య ధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనం తరం ఆలయ ప్రాంగణమందు వేనాటి సతీష్ రెడ్డి చేతుల మీదగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటరీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాలు, తడ మండల టిడిపి నాయకులు కామిరెడ్డి మురళి రెడ్డి, కె.వి.రెడ్డి, నాపా ముని రాజా, బట్టా సుబ్రమణ్య యాదవ్, చిట్టేటి విజయ కుమార్, బట్ట మహిధర్ యాదవ్. వెంకటేష్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడులో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడులో శుక్రవారం జరిగిన హోలీ వేడుకలు అంబరాన్నం టాయి. హోలీ పురస్కరిం చుకొని పట్టణంలోని పలు ప్రాంతాలలో రంగులను చల్లుకుంటూ యువత కేరింతల తో సందడి చేశారు. చిన్నారులు సైతం రం గు నీళ్లు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి హోలికాదహన్ నిర్వహించి చెడుపై మంచి విజయం సాధిం చాలని హోలికాదే విని ప్రార్థించారు. అదే విధంగా శ్రీసిటీ పరి సర ప్రాంతాల్లో ఉత్తరాది వలస కార్మికులు నిర్వహించిన హోలీ సంబరాలతో రంగులతో తడిసి ముద్దయ్యారు.

నాడు కాలయాపన.. నేడు అభివృద్ధి మంత్రం

- మార్పుతో హర్షాతిరేకాలు - ఎమ్మెల్యే బొజ్జలకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఎంతో పవిత్రమైన అసెంబ్లీ ప్రాంగణం నాడు హాస్యవల్లరికి వేదికైంది. జోకులు.. సైగలు చేస్తూ నృత్యాలు, కితకితలు. ఏ నాడైన ఊరి సమస్యలపై జరిగే చర్చ విందామంటే మాట్లాడితే కదా. ఎప్పుడూ చైనీస్, అమెరికా అంటూ సొల్లు కబుర్లు తప్ప. అప్పుడెప్పుడో గోపాలన్న మన ఊరి కోసం మాట్లాడితే విన్నాం, చదివాము. తర్వాత ఆ మాటే లేకుండా పోయింది. మళ్లీ ఇప్పుడు గోపాలన్న కుమారుడి నోట మనఊరి సమస్య మాట వినిపిస్తోంది. రోజూ ఏదోక సమస్యను లేవనెత్తి తీర్చడానికి నిధులు కావాలని అడుగుతున్నారు. ప్రజల భాగోగులు, ఊరి మంచీచెడు పట్టించుకుని తీర్చేవాడే రాజంటే. అన్నీ గాలికొదిలేసి.. మేము రాజులం, జమిందార్లం.. మాతాతలు మీసా లపై నిమ్మకాయలు నిలబెట్టారంటే సరిపోతుందా.. ఏమం టారు.. అంతేగా! - సాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో శ్రీకాళహస్తి నియోజక వర్గంలో నెలకొన్న సమస్యల చిట్టాను రోజుకొకటి విప్పుతూ అభివృ ద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరినే నేపథ్యంలో నాటి, నేటి పరిస్థితులను పోలీక చేస్తూ కొం దరు సీనియర్ సిటీజన్ల మధ్య జరిగిన సంభాషణ ఇదీ. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇప్పుడు పది మంది గుమిగూడిన చోట ఇటువంటి చర్చే వినిపిస్తోంది. సీనియర్ సిటీజన్స్ నుంచే కాదు సామాన్యుడి మాట కూడా ఇలాగే ఉంటోంది. రెండు రోజుల క్రితం విశాలాంధ్ర ప్రసన్న వరదరాజుల స్వామి ఆలయానికి సాయంత్రం సమయంలో వెళ్లింది. అప్పుడు ఐదారు మంది సీనియర్ సిటిజన్స్ గుడి అవరణలోని వేదిక వద్ద కూర్చోని ఉన్నారు. వారి మధ్య రసవత్తరంగా చర్చ సాగుతోంది. ఇది చూసిన విశాలాంధ్ర అటువైపుగా వెళ్లి అలకిస్తే వాడీవేడిగా రాజకీయ సంభాషణ అసక్తికరంగా అనిపించింది. ఇలా తర్వాత శ్రీకాళహస్తీశ్వరయ ప్రధాన వీధిలోని ఓ టీ దుకాణం వద్ద కొంత మంది యువకుల మధ్య కూడా ఈ చర్చ వినిపించింది. నాటి తరమే కాదు.. నేటి తరంలోనూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పనితీరు పట్ల అభినందనలు వెల్లువెత్తుతున్నా యనేందుకు ఈ రెండు సంఘటనలు ఉదాహరణగా నిలుస్తోంది. కానీ ప్రభుత్వ కార్యాలయాల్లో కొంత మంది అధికారుల తీరులో మాత్రం మార్పు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్న వారు అసంతృప్తికి గురికావాల్సి వస్తోంది. సత్వర సేవలు ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. రాజీవ్ నగర్ కాలనీలో ఇప్పటికీ నిజమైన లబ్ధిదారులు ఆక్రమణలకు గురైన తమకు కేటాయించిన ఇంటి స్థలాల కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూనే ఉన్నారు. ఎమ్మెల్యే ఓ సారి ఈ కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆ రోజు కొంత మంది అధికారులు నిస్పక్షపాతంగా వ్యవహరించ లేదనే వాదన లేకపోలేదు. దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతుంటే.. గత ప్రభుత్వ పాలనలో ఇష్టారాజ్యంగా ఇంటి స్థలాలను ఆక్రమించుకుని క్రయవిక్రయాలు చేసిన వారిలో కొంత మంది ఇప్పటికీ దర్జాగా తమ కార్యకలాపాలు సాగిస్తున్నారనేది నిర్వివాదాంశం. .....ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాలనతీరు ప్రశంసలు అందుకుంటోంది. నిన్నటి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఎప్పుడూ లేనివిధంగా జనరంజకం కావడం.. ఇప్పుడు నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో వరుసగా ప్రస్తావనలతో ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. అయితే కూటమి ప్రభుత్వంలోనూ కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కొంత మంది అధికారుల తీరు ప్రజలను నిరుత్సాహానికి గురిచేస్తోంది. రాజీవ్ నగర్ సమస్య తీరడం లేదు. ఈ సమస్యలపై కూడా దృష్టి సారించి ఎమ్మెల్యే తన పరిపూర్ణతను చాటుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఐదు టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

విశాలాంధ్ర - చిత్తూరు: నగరంలోని ముంకంబట్టి సమీప ఇందిరమ్మ కాలనీలో ఇంట్లో నిల్వ ఉంచిన ఐదు టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు అర్బన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. రేషన్ బియ్యం మురుకంబట్టి ఇందిరమ్మ కాలనీ వద్ద ఒక ఇంట్లో నిల్వ ఉంచి ఇతర రాష్ట్రాలు ఎగుమతి చేస్తున్నట్లు సమాచారం వచ్చినట్లు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ఉదయం రెవిన్యూ సిబ్బంది కలిసి తనిఖీ చేయగా మూస అనే వ్యక్తి ఇంట్లో సుమారు 5 టన్నులు రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. అయితే ఆ ఇంటి యజమాని అందుబాటు లేకపోవడంతో పోలీసులు స్థానికులు రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి ఆ ఇంటి తాళాలు పగలగొట్టి చూడగా అందులో రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పౌరసరఫరాల శాఖ గోదాముకు తరలించి మూస అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు తాసిల్దార్ తెలిపారు.

పది విద్యార్థులకు శుభాకాంక్షలతో వీడ్కోలు

విశాలాంధ్ర - రామకుప్పం: రామకుప్పం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అయ్యప్పగానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం నుండి పదవ తరగరతి పరీక్షలు మొదలు కానున్నాయి ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ శంకరప్ప మరియు గ్రామ పెద్ద గంట్లరెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా వీడ్కోలు పలికారు అనంతరం సోమవారం నుండి ప్రారంభం కానున్న పరీక్షలకు సన్నద్ధమై బాగా వ్రాసి ఉన్నత స్థాయికి ఎదగాలని అటు విద్యాబుద్దులు నేర్పిన గురువులకు ఇటు తల్లిదండ్రులకు అదే విధంగా విద్యాభ్యాసించిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో సురేష్ కుమార్, ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా హోలీ పండుగ

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని స్థానిక రాజస్థానీ సెట్స్ దాదాపు 50 సంవత్సరాలుగా చౌడేపల్లి లో సొంత గృహాలు వ్యాపారాలు బంగారు షాపులు టెక్స్టైల్ కరెంట్ సామాన్లు పైపులు దుకాణాలను నడుపుతూ గ్రామంలో అందరితో కలిసి అన్ని కార్యక్రమాలను పంచుకుంటూ మనమందరం ఒక్కటేనని ఆధార్ రేషన్ సంత భూములు సంపాదించుకొని అందరితో కలిసి జీవించడం గొప్పతనం మండల సేట్స్ అధ్యక్షుడు హనుమాన్ పటేల్ ఆధ్వర్యంలో అందరూ కలిసి మెలసి ప్రతి ఏడాది కన్నుల పండుగగా హెూలీని నిర్వహిస్తారు తదనంతరం ఊరేగింపు జరిపి భోజనం ఏర్పాట్లు చేస్తారు మిఠాయిలు పంచుకొని రంగులు చల్లుకొని అందరితో కలిసిపోవడం మహిళలకు కూడా ప్రత్యేకం గ్రామంలో రాజకీయ నాయకుల సైతం రాజస్థానీయులను అభిమానించడంను అందరికీ తెలిసిన విషయం

శాస్త్రోక్తంగా చెంచుమహాలక్ష్మి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - తొట్టంబేడు: తొట్టంబేడు మం డలం కళ్లిపూడిలో వెలసిన చెంచుమహాలక్ష్మి అమ్మ వారి పవిత్రోత్సవాలు శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇం దులో భాగంగా చెంచుమహాలక్ష్మి అమ్మ వారిని వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరిం చారు. అనంతరం అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కాగా చెంచుమహాలక్ష్మి పవిత్రోత్సవాలు పురస్కరించుకుని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజల్లో మెహర్, ధన, బాలాజీ రెడ్డి, మునిచంద్ర, భక్తవత్సలరెడ్డి, పేట శేఖర్, హేమంత్, సురేష్, గౌతమ్, ముని రాజా, శీనయ్య, రవి, సంపత్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్‌లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - కోట: కోటమండలం విద్యానగర్ సాయిబాబా మందిరం వద్ద ఆదివారం సుశీల నేత్రాలయ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆసంస్థ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10గంటలు నుండి 3గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి నెల్లూరుకు చెందిన ప్రముఖ వైద్యునిపుణులు పి.సుధాకర్ రావు ఎమ్.ఎస్.డి.ఓ. పర్యవేక్షణలో 30సంవత్సరాలు అనుభవంగల డాక్టర్లుచే ఎంప్లాయిస్, పెన్షనర్లు ఈహెచ్ఎస్, హెల్త్ కార్డు ద్వారా శుక్లం ఆపరేషన్,ఆరోగ్యశ్రీ ద్వారా కంటి ఆపరేషన్ ఉచితంగా చేయబడుతుందన్నారు. శుక్లం ఆపరేషన్ కు ఎంపికైన వారు క్యాంపు రోజే హాస్పిటల్ కు తీసుకెళ్లబడుతుందన్నారు. కంటి పరీక్ష కొరకు వచ్చే పేషెంట్లు తప్పనిసరిగా ఆరోగ్యశ్రీ కార్డు, ఈ. హెచ్.ఎస్ కార్డు,ఆధార్ కార్డు తీసుకొని రావాలన్నారు. ఈఅవకాశంను కంటి సమస్యలుతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

26న ముక్కంటి హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 7గంటల నుంచి లెక్కించనున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ఆదాయం లెక్కిస్తామన్నారు. ఆలయ ఉద్యోగులు అందరూ ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని ఆయన ఆదేశించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పెద్దపంజాణి: విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం పెద్దపంజాణి మండలం లో చోటుచేసుకుంది చత్తీస్ గడ్ రాష్ట్రానికి చెందిన సంతు యాదవ్ కుమారుడు కిరా సాయి యాదవ్ 24 సం చీకలదిన్నెపల్లె సమీపంలో గల ఓ పౌల్ట్రీ ఫార్మ్ లో కూలి పనులు చేసుకుంటున్నారు పౌల్ట్రీ ఫామ్‌లో ఫ్యాన్స్ తిరగకుండా నిలిచిపోవడంతో కిరా సాయి మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్కు గురై అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు స్థానికులు గమనించి 108సమాచారం అందించగా పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు డాక్టర్ పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు అన్నారు.

ఘనంగా కామ్రేడ్ కారల్ మార్క్స్ వర్ధంతి

విశాలాంధ్ర - చిత్తూరు: భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం(ఇస్కాప్), సీపీఐ ఆధ్వ ర్యంలో మార్క్సిస్ట్ మహా మహెూ ఉపాధ్యాయుడు ప్రపంచ మేధావి సమసమాజ స్థాపనకు కోసం నిరంతరం కృషిచేసిన మహాపురుషుడు కామ్రేడ్ కారల్ మార్క్స్ 142వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్తూరు ఎస్టియు కార్యాలయంలో శుక్రవారం సిపిఐ, భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం(ఇస్కప్) ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలహారం వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఇస్కాప్ రాష్ట్ర కార్యదర్శి తుంగా శ్రీధర్ రావు, సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు లు మాట్లాడుతూ కామ్రేడ్ కార్లమార్క్స్ చరిత్రను ఆయన చేసిన పోరాటాన్ని నాయకులకు వివరించారు, కారల్ మార్క్స్ మరణించి 141 సంవత్సరాలు పూర్తికావస్తున్న ప్రపంచమంతా ఈనాటికి కార్ల్ మార్క్స్ గొప్పతనాన్ని పోరాటాన్ని స్మరించుకుంటున్నారని తెలిపారు.కార్మిక వర్గ పక్షాన ఉంటూ జాతీయ ఉద్యమంలో భాగంగా1920లో కార్మిక వర్గాన్ని సంఘటిత పరిచి అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటియుసి) ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల్లోని ఉన్న కమ్యూనిస్టులను ఐక్యపరిచి 1925లో కమ్యూనిస్టు పార్టీగా సంఘటితం అయ్యారు కార్మిక సంఘాలతో పాటు వివిధ ప్రజా సంఘాలను నిర్మించి జాతీయ ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యాన్ని విస్తరింపజేశారు. బహుముఖ పోరాటాలకు ప్రజా ఉద్యమాలకు కారల్ మార్క్స్ భావజాలమే మనకు దారి చూపిస్తుంది. సమసమాజ సాధనకు ఆయనే దిక్సూచి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత సంస్కృతిక సహకార స్నేహ సంఘం ఇస్కాప్ జిల్లా నాయకులు కే.గోవిందస్వామి డి.రామచంద్రయ్య, ఎం.నాగముని, ఏఆర్ సౌందర్యరాజన్, కే.దుర్గ, కే.చంద్రయ్య, సిపిఐ నాయకులు కే.మణి, దాసరి చంద్ర, కె.విజయ గౌరీ, కే. రమాదేవి, బి. కుమారి, పి. రఘు ,హెచ్.బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మండల ఎం.ఆర్.ఓ మాధవరాజు శుక్రవారం తమ కార్యాలయంలో తెలియజేశారు హెూలీ పండుగ సెలవు ఉన్నా కొన్ని పెండింగ్ పనులు కంప్లీట్ చేసే ఉద్దేశంతో శుక్రవారం కూడా తమ సిబ్బందితో వచ్చి కార్యాలయంలో విధులు నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో వచ్చినటువంటి అర్జీలను వెరిఫై చేసి వాటి పరిష్కారాలను ఫైల్ చేయడం జరిగిందని. రీ సర్వేకి సంబంధించి చేయవలసిన కార్యాచరణ పునఃశ్చరణ కార్యక్రమాల గురించి, ఫ్రీ హెూల్డ్ గురించి పూర్తి చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. రెవెన్యూ సిబ్బందితో పాటు డిప్యూటీ తహసిల్దార్ రామమూర్తి తమ సంసిద్ధతను తెలియపరిచారు.

'బొజ్జల'తోనే ముస్లీంల అభివృద్ధి సాధ్యం

- శ్రీకాళహస్తి ఐటీడీపీ అధ్యక్షులు షేక్ ఖాదర్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: ముస్లీం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితోనే సాధ్య మని శ్రీకాళహస్తి ఐటీడీపీ అధ్యక్షులు షేక్ ఖాదర్ స్పష్టం చేశారు. స్థానికంగా ముస్లీంలు అత్యధికంగా ఉన్నారని తెలి పారు. అయితే గత ప్రభుత్వంలో ఎటు వంటి అభివృద్ధికి నోచుకోని పరిస్థితి నెలకొందన్నారు. సంక్షేమ ఫలాలు కూడా అందని ద్రాక్షలా మిగిలా యన్నారు. ఇప్పుడు ముస్లీంల సంక్షేమం, అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయం అని పేర్కొన్నారు. అసెంబ్లీలో మసీదులు, ఈద్గాలు, దర్గాలు, షాదీ మహళ్లు, ఖబ్రెస్తాన్ల అభివృద్ధి కోసం ప్రస్తావించడాన్ని బట్టి చూస్తే బొజ్జలతోనే ముస్లీంల అభివృద్ధి సాధ్య మనే నమ్మకం కలిగిస్తోందని తెలిపారు. గతంలోనూ స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ముస్లీంల సంక్షేమం కోసం ఎంతో కృషి ముస్లిం మైనార్టీల ముద్దుబిడ్డగా నిలిచారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన వారసునిగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కూడా ముస్లీంల సంక్షేమం, అభివృద్ధికి దృష్టి సారించడం హర్షనీయ మన్నారు. పవిత్ర ఈ రంజాన్ మాసంలో ముస్లీంల సంక్షేమం గురించి అసెంబ్లీలో చర్చ తీసుకు వచ్చిన రాష్ట్రంలో ఏకైక ఎమ్మెల్యేగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిలిచారని తెలిపారు. ఇలా అన్నివర్గాల అభ్యున్నతితో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారనేందుకు ఇటీవల జరిగిన కార్యక్రమాలే నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. నాడు కళావిహీనం గా కనిపించే శ్రీకాళహస్తి పట్టణంలోకి ప్రవేశించే రోడ్లు ఇప్పుడు ఎంతో ఆహ్లాదక రంగా కనిపిస్తున్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ముస్లీంలకు సంబంధిం చిన పలు పథకాలను రద్దు చేసిందన్నారు. ఇందులో ప్రధానంగా రంజాన్ తోఫా ఉం దని తెలిపారు. దుస్థితికి చేరుకున్న షాదీఖా నాల గురించి అసలు పట్టించుకో లేదన్నారు. ఈద్గాల పరిస్థితిని పలు మార్లు విన్నవించినా స్పందించ లేదన్నారు. ఇలా ప్రతి విషయంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శించారు. ఇమామ్ మౌజమ్‌లకు ఇస్తామన్న గౌరవ వేతనం ఇవ్వకుండా నిలిపివేశారని చెప్పారు. ముస్లిం మైనార్టీల సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారని చెప్పారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికలవేళ ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తోందన్నారు. గత వైకాపాలనలో విడుదల చేయని రూ.45 కోట్లు బకాయిలు విడుదల చేసిందని తెలిపారు. ఇప్పుడు శ్రీకాళహస్తిలో ముస్లీం సోదరులు అడగకపోయినా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి షాదీఖానాలు, ఈద్గా, దర్గా, ఖబ్రెస్తాన్లను అభివృద్ధి చేయడానికి సంకల్పించి ముందడుగు వేయడం హర్షనీయమన్నారు. ఇలా అన్ని విధాలుగా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ముస్లీంల ఆశాజ్యోతిగా ఎమ్మెల్యే నిలిచారని కొనియాడారు.

నేడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై ర్యాలీ

విశాలాంధ్ర – తిరుపతి: ప్రభుత్వం మూడవ శనివారం నిర్వహించు "స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా మార్చి 15 ఉదయం 6గంటలకు ఎస్వీయూ ఎన్టీఆర్ స్టే డియం నుంచి మహతి వరకు ఎస్వీయూ – ఎన్ఎస్ఎస్ బ్యూరో, తిరుపతి మున్సిపల్ కా ర్పొరేషన్, ఏపీ టూరిజం సంయుక్త ఆధ్వర్యం లో దాదాపు 500 మందితో ర్యాలీ నిర్వహిం చనున్నట్లు, ఈ ర్యాలీలో తిరుపతి జిల్లా కలె క్టర్ డా.వెం కటేశ్వర్, ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, టూరిజం రీజనల్ డైరెక్టర్ తదితరులు పాల్గొ ననున్నారనీ ఎస్వీయూ ఎన్ఎస్ఎస్, మీడియా కోఆర్డినేటర్ డా. పాకనాటి హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

అనుమతులు లేకున్నా వైన్ షాప్స్‌లలో సిట్టింగ్ ఏర్పాటు చేసిన షాపులపై కేసులు నమోదు చేయాలి

- చట్ట వ్యతిరేకంగా సిటింగ్లు ఏర్పాటు చేస్తున్న వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేయాలి
- ఎక్సేంజ్ పోలీస్ అధికారుల అవినీతి వల్లే వైన్ షాపుల్లో సిట్టింగ్ ఏర్పాటు చేస్తున్నారు.
- సిట్టింగులు ఏర్పాటు చేస్తే ఎక్సైజ్ శాఖ ఎందుకు కేసులు నమోదు చేయలేదు?
- సిపిఐ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర – మదనపల్లె: అనుమతులు లేకున్నా వైన్‌షాప్స్ లలో సిటింగ్ ఏర్పాటు చేసిన షాప్స్ పైన కేసులు నమోదు చేయా లని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసిం హులు తెలిపారు. శుక్రవారం సిపిఐ మదన పల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థాని క ఎస్టియు కార్యాలయంలో మీడియా సమా వేశం నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో వైన్ షాపులు అనుమతులు లేకున్నా సిటింగ్స్ ఏర్పాటు చేసి మందు విక్రయిస్తున్నారన్నారు. నిత్యం జన సంచారన చేసే ప్రదేశాల్లో బ్రాందీ షాపులు ఏర్పాటు చేశారని,అదే ప్రాంతంలో సిట్టింగ్ ఏర్పాటు చేసి మందు విక్రయించడం వల్ల ప్రజలకు ఇబ్బందికర వాతావరణం ఏర్పడిందని అన్నారు. నిత్యం విద్యార్థులు, ప్రజలు,తిరిగే ప్రదేశాలలో వైన్ షాప్స్ పెట్టారని, చుట్టుపక్కల బ్యాంకులు, హాస్పిటల్స్, సూపర్ మార్కెట్లు ఉన్నాయని, ఇలాంటి ప్రదేశంలో బ్రాందీ షాపులు సిట్టింగ్ ఏర్పాటు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. మదనపల్లి పట్టణంలో 11 వైన్ షాపులు ఉన్నాయని నాలుగు బార్%డ%రెస్టారెంట్లు ఉన్నాయనీ,సిపిఐ బృందం దీనిపైన నాలుగు రోజులుగా పరిశీలన చేసిందని, చాల షాపులు సిట్టింగ్స్ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. పట్టణంలో మద్యం అక్రమాలు ఈ స్థాయిలో జరుగుతున్న ఎక్సైజ్ పోలీస్ అధికారులు ఏ మాత్రం స్పందించలేదని, పోలీస్ అధికారులకు షాప్ యజమానుల నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయన్నారు. పోలీస్ అధికారులకు ముడుపులు ముట్టనట్లయితే ఎందుకు వైన్ షాపు యజమానుల పైన చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇప్పటికైనా ఎక్సేంజ్ పోలీస్ అధికారులు స్పందించి ఈ మద్యం అక్రమాలపైన చర్యలు తీసుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం సబ్‌కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళామని,అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే బ్రాందీ షాపులు ఎదుటే ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే మురళి పార్టీ నాయకులు సూరి,దేవా, వేణుగోపాల్ రెడ్డి,సలీం తదితరులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించండి

విశాలాంధ్ర – పుత్తూరు: పుర ప్రజలు ఇంటి పన్ను, ఖాళీ జాగా, కుళాయి పన్నులు సకా లంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహక రించాలని మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఆదివారం, సెలవు దినాల్లో వారి సమీపంలోని సచివాలయాల్లో, లేదా ప్రత్యేక కౌంటర్ లో పన్నులు చెల్లించి రసీదు పొందాలని తెలిపారు. అదేవిధంగా సిడిఎంఏ వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చు అన్నారు.

నేడు పుత్తూరు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

- మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్

విశాలాంధ్ర – పుత్తూరు: పుత్తూరు మున్సిపల్ సాధారణ సర్వ సభ్య సమావేశం శనివారం ఉదయం 11గంటలకు స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ తెలిపారు. అందువల్ల మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో – ఆప్షన్ సభ్యులు,అన్నీ శాఖల అధి కారులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

పున్నమి వెన్నెలలో పౌర్ణమి గరుడ సేవ

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 నుండి 9గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల చినజీయర్ స్వామి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియంలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర – మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ – సైన్స్ నందు బి.టెక్ – కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ మూడవ సంవత్సరం చదువుతున్న ఎస్. గౌతమి మరియు ఎస్. బి. నీలవేణిలు రెండవ సంవత్సరము చదువుతున్న పి. మనోజ్ కుమార్, వి.సయ్యద్ నౌషాద్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో పోటీలో బహుమతులు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కడపలోని అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి విద్యార్థుల సాంకేతిక సింపోజియం –2%ఖ%25లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనను కనపరచినట్లు ఆయన అన్నారు. తమ విద్యార్థుల ను కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ అభినందనలు తెలియజేసారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు డ్రైవర్లు మృతి
- మరొకరికి తీవ్ర గాయాలు
- లారీల్లో ఇరుక్కుపోయిన మృతదేహాలు
- జెసిబి లతో వెలికి తీసిన పోలీసులు
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ, సిఐ

విశాలాంధ్ర – మదనపల్లె: అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలంలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు లారీ డ్రైవర్లు మృతి చెందగా, ఓ లారీ యజమాని తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాదకర సంఘటన కురబలకోట మండలం తానా మిట్ట వద్ద చోటుచేసుకుంది. ప్రమాద స్థలిలో డ్రైవర్లు ఇద్దరు వాహనాల్లో ఇరుక్కుపోవడంతో అతి కష్టం మీద వెలికి తీశారు. డి.ఎస్.పి కొండయ్య నాయుడు, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించి జెసిబీల సాయంతో మృతదేహాలను వెలికి తీయించారు. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. రాయచోటి పట్టణం, పెట్రోల్ బంకు వీధిలో ఉన్న అమీర్ భాష కుమారుడు సయ్యద్ హుస్సేన్ (27) గాలివీడు కు చెందిన నాగేశ్వర్ రావు(43) లారీకి డ్రైవర్ గా పని చేస్తున్నాడు. డ్రైవర్, ఓనర్ ఇద్దరూ కలిసి గ్రానైట్ లోడ్ తో బెంగళూరు నుంచి రాజమండ్రి కి బయలుదేరారు.కాగా కర్ణాటక రాష్ట్రం ఆలేహల్లి ప్రాంతానికి చెందిన భాస్కర్ (35) లారీ డ్రైవర్ గా పనిచేస్తూ సోలార్ విడి పరికరాలను ఆర్డర్ ఇచ్చిన చోట అన్లోడ్ చేసుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఎస్ పి కుంటలో కొన్ని సామాన్లు అన్లోడ్ చేసి, అటు నుంచి కడపకు వెళ్లి అక్కడ కొన్ని సామాన్లు అన్లోడ్ చేసి బెంగళూరుకు ప్రయాణమయ్యాడు. ఈ రెండు లారీలు మార్గమధ్యంలోని కురబలకోట మండలం, ముదివేడు క్రాస్ సమీపంలోని తానామిట్ట వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్లు సయ్యద్ హుస్సేన్, భాస్కర్ ఇద్దరూ వారి వారి లారీల క్యాబిన్లో ఇరుక్కుపోయి దుర్మరణం చెందారు. లారీ ఓనర్ నాగేశ్వరరావు సైతం తీవ్రంగా గాయపడి లారీలోనే ఇరుక్కుపోవడంతో పోలీసులు అతి కష్టం మీద బాధితున్ని వెలికి తీసి 108 లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి రెఫర్ చేశారు. లారీ డ్రైవర్ల మృతదేహాలు క్యాబిన్లలో ఇరుక్కుపోవడంతో అతికష్టమ్మీద జెసిబీల సాయంతో వెలికి తీసి మదనపల్లె ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కొండయ్యనాయుడు మాట్లాడుతూ మిత్ర మత్తు కారణంగానే రెండు వాహనాలు ఢీకొన్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. కేసు నమోదు చేసి మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పీ వివరించారు. ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకుని స్థంభించిన ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.

ఉయ్యాలవాడ విగ్రహ ఏర్పాటుకు విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నర సింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు వైసిపి నేత సొరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్) తనవంతుగా రూ.20వేలు విరాళం అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సొరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రఘురామి రెడ్డి, రాయలసీమ యూత్ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లిలో పడకేసిన పారిశుధ్యం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో పారిశుధ్యం పడకేసింది. అధికారులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోవడంతో ఎక్కడ చూసినా చెత్తచెదారం పేరు పోయింది. మండల బాధ్య తలు చూసుకునే ఎంపీడీవో లేరు. ఇందుకు ప్రత్యామ్నాయంగా ఈవోఆర్డీ, మిగిలిన అధికారులు పారిశుధ్యం వైపు కన్నెత్తి చూడలేదని స్థానికి ఆరోపిస్తున్నారు. చెత్త అలాగే రోడ్లపై ఉండిపోతోంది. కొన్ని ప్రాంతాల్లో చెదారమంతా పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణానికి దారితీస్తోంది. మొత్తంమీద పారిశుధ్యంపై ఏ ఒక్క అధికారి కూడా ప్రత్యేక చొరవ చూపకపోవడంతో పరిస్థితి అధ్వానంగా ఉంది. ఇలాగైతే దోమలు సంతానోత్పత్తి చెందదా అన్న ప్రశ్నకు అధికారుల వద్ద ఎటువంటి సమాధానం లేదు. ఏదైనా అనుకోని సంఘటన కారణంగా అకాల వర్షాలు వస్తే పరిస్థితి మరింత అధ్వానంగా తయారయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు పారిశుధ్యంపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉరుసులో తాగునీరు సరఫరా

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని నీలకంఠ రావు పేట దర్బార్ నగర్ లో జరుగుతున్న మహోత్సవానికి మైనార్టీ నాయకుడు అయూబ్ తాగునీరు ట్యాంకర్తో సరఫరా చేశారు. 13,14,15 తేదీలలో మూడు రోజులపాటు సాగిన ఉరుసు మహోత్సవంలో హాజరైన ప్రజానీకానికి ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేశారు ఎండలు అధికంగా ఉన్న సమయంలో తాగునీటికి ఇబ్బంది పడకుండా తాగునీరు అందించడంలో ప్రజలు అయూబ్ను కొనియాడారు.

గృహ లబ్ధిదారులకు అదనంగా రాయితీలు

విశాలాంధ్ర-నందలూరు: మండల గృహ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రాయితీలు ప్రకటించినట్లు ఎంపీడీవో రాధాకృష్ణంరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మేనేజింగ్ డైరెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు 2019 - 2024 సంవత్సరం వ్యవధి కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఇండ్లు మంజూరై ఇన్ ప్రోగ్రెస్ లో ఉన్న ఇండ్ల నిర్మాణం కొరకు ఎస్సీ, బీసీ హౌసింగ్ లబ్ధిదారులకు బిల్డింగ్ యూనిట్ కాస్ట్ 1,80 వేల రూపాయలకు అదనంగా 50 వేల రూపాయలు, ఎస్టీ హౌసింగ్ లబ్ధిదారులకు అదనంగా 75 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం జీవో ద్వారా ఆమోదం తెలపడం అయినది అని అన్నారు. కావున మండలం నందు 2019 - 24 సంవత్సర కాలవ్యవధిలో ఇల్లు మంజూరై ఇన్ ప్రోగ్రెస్ లో ఉన్న ఎస్సీ లబ్ధిదారులు 118, ఎస్టీ లబ్ధిదారుల 36, బీసీ లబ్ధిదారులు 209 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ విషయం గురించి ఏమైనా సందేహాలు ఉన్న సంబంధిత గ్రామ సచివాలయం నందు పనిచేయుచున్న ఇంజనీరింగ్ శాఖలను సంప్రదించాలని ఎంపీడీవో తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : బద్వేల్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని బద్వేలు నుండి మైదుకూరు 4లైన్ల రహదారి విస్తరణ పనులు జరుగుతున్న కారణంగా సబ్ డివిజన్ లోని 33/11 కె.వి. కమలకూరు, కొత్తచెరువు, డి. అగ్రహారం సబ్ స్టేషన్లు, డొడ్లడైరీ పరిధిలో శనివారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 01:00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, పై విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులైన రైతులు, సచివాలయ సిబ్బంది ప్రజలు సహకరించగలరని బద్వేల్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కులాయప్ప, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ రవిశంకర్, విజయ కుమార్, షర్మిల రాణిలు ఒక ప్రకటనలో తెలిపారు.

ఒత్తిడిని జయిస్తే విజయం తథ్యం

విశాలాంధ్ర-లింగాల: అదిగో ఇదిగో అనుకుంటున్నగానే పదో తరగతి పరీక్షలు రాసే సమయం రానే వచ్చింది. పదో తరగతిలో సాధించే మార్కులు విద్యార్థుల దశ తిప్పుతాయి. ఉన్నత స్థాయి చదువులకు పదో తరగతి మార్కులే కీలకం, ఏడాది పొడవునా వారి పట్టుదల, కృషిని పరీక్షించుకునేందుకు విద్యార్థులు సన్నద్ధమయ్యారు. ఈ నెల 17వ తేదీ సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభంకా నున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించి విద్యార్థులు తీసుకోవాల్సిన నిర్ణయాలు, జాగ్రత్తలు తదితర అంశా లను, ఒత్తిడి జయిస్తే విజయం తథ్యమని స్థానిక ఐటిఐ ప్రిన్సిపల్ శేషారెడ్డి చెబుతున్నారు. పదో తరగతి విద్యార్థుల విజయానికి ఆయన పలు సూచనలు, సలహాలు అందించారు. ఆ వివరాలిలావున్నాయి.

అసలు పరీక్షలు భయపడే విషయం కాదు

ఇవి మీకు విజయం దిశగా ముందుకు నడిపించే ఒక గొప్ప అవకాశం. మనం మన జీవితాన్ని నిర్ణయించుకోవడంలో ఈ పరీక్షలు చిన్న ఓ మెట్టుగా మాత్రమే పనికొస్తాయి. మీరు ఇందులో విజయం సాధిస్తే, అది మీ స్వీయ నమ్మకాన్ని పెంచుతుంది. అదే సరిగా రాలేదంటే, మీకు మరింత నేర్చుకునే అవకాశం లభించినట్టే. భయం అనేది మన స్వభావంలో సహజంగా ఉండే ఒక భావన. కానీ దాన్ని మనం మన నియంత్రణలో ఉంచుకోగలిగితే, అది మన విజయానికి అడ్డుగా మారదు. ప్రపంచంలో గొప్ప విజేతలు కూడా చిన్నప్పుడు పరీక్షలు రాశారు. వారి పరిస్థితులు బహుశా మీకంటే కష్టంగా ఉండొచ్చు. అయినప్పటికీ, వారు తమ మనోధైర్యంతో కష్టపడి చదివిన శ్రమతో విజయం సాధించారు.

ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలి?

పరీక్షలు దగ్గరపడుతున్న కొద్దీ ఒత్తిడి ఎక్కువవుతున్నట్లుగా అనిపించొచ్చు. కానీ దాన్ని అధిగమించడానికి కొన్ని చిట్కాలు పాటించాలి. చదవడం కంటే అర్థం చేసుకోవడం ముఖ్యమే

కొంతమంది విద్యార్థులు పరీక్షల ముందు అర్థం కాకపోయినా ఎక్కువ సమయాన్ని గడిపి చదవడం కొనసాగిస్తారు. కానీ నిజమైన విజయం మనం చదివిన విషయాన్ని అర్థం చేసుకుని, సులభంగా గుర్తుంచుకోవడంలో ఉంది. ఎప్పుడూ చదివేటప్పుడు ప్రణాళిక ఉండాలి. ఉదాహరణకు, ఉదయం ఒక సబ్జెక్ట్, మధ్యాహ్నం మరొకటి, రాత్రి రివిజన్ అనే విధంగా టైమ్ టేబుల్ పెట్టుకోవాలి. కొన్ని గంటల చదువు తర్వాత కొంత విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. మన మెదడు కూడా విశ్రాంతి తీసుకుంటేనే మనం ఎక్కువ విషయాలను అర్థం చేసుకోగలుగుతాం. "నాకు సాధ్యమే" అనే ధైర్యాన్ని కలిగించుకోండి. ప్రతిరోజూ కనీసం 5 నిమిషాలు సానుకూలంగా ఆలోచించడం ద్వారా మీ నమ్మకాన్ని పెంచుకోవచ్చు.

పరీక్షల ముందు ఒత్తిడిని తగ్గించుకునే మార్గాలు

ప్రశాంతంగా ఉండండి. మెదడును ఒత్తిడిలో పెట్టుకోకుండా సరిగ్గా నిద్రపోండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడి మీ సందేహాలను నివృత్తి చేసుకోండి. పరీక్షలు మీ భవిష్యత్తును నిర్ణయించవు! పరీక్షలు మీ ప్రతిభకు కొలమానమే కానీ, మీ మొత్తం భవిష్యత్తును అవి నిర్ణయించలేవు. ఈ ప్రపంచంలో అత్యంత విజయవంతమైన వ్యక్తులందరూ విద్యార్థి దశలో పరీక్షల ఒత్తిడిని ఎదుర్కొన్నారు. కొన్ని పరీక్షల్లో విజయాలు సాధించారు, కొన్ని సందర్భాల్లో విఫలమయ్యారు. కానీ, ఎవ్వరూ పరీక్షల ఫలితాల ఆధారంగా జీవితం ఆగిపోలేదు. మీకు పరీక్షలు రాయడానికి కావలసిన శక్తి, సామర్థ్యం అన్నీ ఉన్నాయి. మీ పై మీకు నమ్మకం ఉంచుకోండి. విజయం మీను వెతుక్కుంటూ వస్తుంది. స్వీయ నమ్మకంతో పరీక్షలను ఎదుర్కొని, విజయాన్ని సాధించాలని శేషారెడ్డి ఆకాంక్షించారు.

ఉత్సాహంగా హోలీ

విశాలాంధ్ర-నందలూరు : నందలూరు రైల్వే కేంద్రంలో రైల్వే కార్మికులు శుక్రవారం ఉదయం ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించు కున్నారు. ఒకరి కొకరు రంగులు పూసుకుంటూ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పండుగ చేసుకున్నారు. ముఖ్యంగా ఉత్తర భారతదేశానికి చెందిన ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్ కార్మికులు ఈ వేడుకలు నిర్వహించుకున్నారు. మహిళలు ఉదయాన్నే లేచి వివిధ రకాల పిండి వంటలు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పండుగ చేసుకున్నారు. పిల్లలు సైతం ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ నిర్వహించుకున్నారు.

నేడే పశువుల సంత బహిరంగ వేలం

విశాలాంధ్ర - రామాపురం : మండల కేంద్రంలో వారాంతపు శనివారం నిర్వహించే పశువుల సంత 2025బి2026 ఆర్థిక సంవత్సరంలో పశువుల సంతతో పాటు గేటు వేలం నేటి సాయంత్రం మూడు గంటలకు సంత నిర్వహించే ప్రదేశంలో బహిరంగ వేలం నల్లగుట్టపల్లి సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి నాగరాజు ప్రకటనలలో తెలిపారు. పాటలో పాల్గొనదలచిన వారు గ్రామపంచాయతీ ఎలాంటి బాకీ ఉండరాదు పశువుల సంత పాటలో పాల్గొనే వారు 2.50 లక్షల గేటు వేలంలో పాల్గొనేవారు 50 వేలు సాల్వెన్సీ సర్టిఫికెట్ తీసుకురావాలి. పశువుల సంత వేలం పాటదారుడు 50వేలు గేటు వేలం పాట దారుడు 30వేలు ధారావతు చెల్లించి పాటల పాల్గొన వలెను. పాట నిలిపిన వెంటనే పాడిన మొత్తం అక్కడే చెల్లించవలెను అటు చెల్లించని యెడల ధారావతు వెనక్కి ఇవ్వడదు వేలంతో ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా రద్దు చేసుకునే అధికారం గ్రామపంచాయతీ కలదు పాటదారుడు స్టాంపు డ్యూటీ చట్టం ప్రకారం 5 శాతం స్టాంపు డ్యూటీ చెల్లించి అగ్రిమెంటు చేసుకోవలెను.

అభాగ్యుల ఆకలి కేకలు పట్టవా ?

ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

విశాలాంధ్ర -కలసపాడు : ఎందరో అభాగ్యులు, అనాథలకు ఆశ్రయమిస్తూ, ఆకలిని తీరుస్తున్న జ్యోతిక్షేత్రంపై ఉక్కుపాదం మోపడం అన్యాయమని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలసపాడులో రమణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ మరియు కోస్తాంధ్ర ప్రాంతంలోని వేలమంది అభాగ్యులకు ఆపన్నహస్తంగా మారిన అనాథల ఆశ్రమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి సరికాదన్నారు. జ్యోతిక్షేత్రాన్ని ఒక అనాథల నిలయంగా, సామాజిక సేవాలయంగా, అభాగ్యులపాలిట ఆపన్నహస్తంగా చూసి అనుమతులు ఇవ్వాలన్నారు. అటవీ అధికారులు కూలగొట్టిన భవనాలను నిర్మించడమే కాక, ఆలయ నిర్మాణానికి అనుమతులు ఇప్పించి ప్రభుత్వ పెద్దలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకో వాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి, వీలైనంత త్వరగా అటవీశాఖ అనుమతులు వచ్చేలా కృషి చేసి,ఆశ్రమం పునరుద్ధరణకు కృషి చేయాలన్నారు.

ముగిసిన భాగవత సప్తాహం

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండలం బిదినంచెర్ల గ్రామంలో వెలసిన చెన్నకేశవ స్వామి ఆలయంలో వారం రోజులపాటు నిర్వహించిన భాగవత సప్తాహం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. దేవర కోన హర హర భాగవత సమాజం దాతల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. చివరి రోజున చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారం రోజులపాటు ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన వైసిపి నేత బివన్ బ్రహ్మానందరెడ్డి ఆయన సతీమణి జడ్పీటిసి ఝాన్సీలను భాగవత సమాజం అభినందించింది.

శ్రీ నివాస కల్యాణోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : టిటిడి ఆధ్వర్యంలో సీఆర్డీఏ పరిధి లోని వేంకటపాలెంలో శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ఆహ్వానం పలుకుతూ సీఎం చంద్రబాబు నాయుడు ను టీటీడీ ఛైర్మన్ బీఆర్.నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు, టిటిడి ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవోసిహెచ్ వెంకన్నచౌదరి ఆహ్వానం పత్రికను అందజేశారు. ఏపీ రాష్ట్ర హెఆర్డీ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆహ్వా నించిన టిటిడి ఛైర్మన్, బోర్డు సభ్యులు అనంతరం రాష్ట్ర హెఆర్డీ, ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ను శ్రీనివాస కళ్యాణో త్సవంకు ఆహ్వానిస్తూ టిటిడి ఛైర్మన్, బోర్డు సభ్యులు ఆహ్వానం పత్రికను అందజేశారు. అంతకు ముందు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హెఆర్డీ, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు శ్రీవారి తీర్థప్రసాదా లను అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎం.ఎస్.రాజు, నన్నపనేని సదాశివ రావు, ముని కోటేశ్వరరావు, ఆర్ ఎన్ దర్శన్, ఎం.శాంతారామ్, తమ్మిసెట్టి జానకి దేవి, సుచిత్ర ఎల్లా, ఎస్ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

మహిళ రక్షణకు "శక్తి" యాప్ ఒక ఉక్కు కవచం

- మహిళా రక్షణ మా ప్రధాన బాధ్యత

- ప్రతి ఒక్క మహిళ మొబైల్‌లో "శక్తి" యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి : ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర – తిరుపతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా మహిళలు, బాలికల భద్రత కొరకు శక్తి యాప్ ను రూపొం దించింది. ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, ఇతర హింసాత్మక సంఘటనలను నివారిం చటానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. తిరుపతి జిల్లాలో ప్రతి ఒక్క మహిళ, గృహి ణిలు విద్యార్థినిలు, బాలికలు మొబైల్ లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమ యంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందాలని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్ష వర్ధన్ రాజు తెలిపారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్.ఓ.ఎస్ బటన్ నొక్కిన వేంటనే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు, డయల్ 112 నెంబర్ కు చేరుతుంది.వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ శక్తి యాప్ ను మొబైల్ లో డౌన్లోడ్ చేసునే విధానం:-ముందుగా మొబైల్ లో ఉన్న గూగుల్ ప్లే స్టోర్ ద్వారా శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి.మీ వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలి.దీంతో పాటు ఓటిపి తో ఫోన్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలి.అత్యవసర పరిచయాలను జోడించాలి. ఏదైనా ప్రమాదం జరిగితే, యాప్ ఓపెన్ చేసి బటన్ ను నొక్కితే, మీ యొక్క లొకేషన్ ను గుర్తించి పోలీసులు వేంటనే స్పంది స్తారు.నైట్ షెల్టర్ల వివరాలు అందుబాటలో ఉంటాయి, జిల్లా కేంద్రం గా హాస్పిటల్, ఒన్ స్టాప్ సెంటర్, అందుబాటులో ఉంటుంది.శక్తి యాప్‌ను డౌన్ లోడ్ చేసుకున్న తరువాత ముఖ్యమైన ప్రయోజనాలు:-అత్యవసర సహాయం - మహిళలు ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు, ఈ యాప్ ద్వారా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వవచ్చు.ఒక క్లిక్ అలర్ట్ - ఒక్క కీ నొక్కితే పోలీసులకు, కుటుంబ సభ్యులకు, లేదా స్నేహితులకు అప్రమత్తమైన సందేశం వెళ్ళిపోతుంది.జియో-లోకేషన్ ట్రాకింగ్ - అత్యవసర పరిస్థితుల్లో, పోలీస్ కంట్రోల్ రూమ్ మహిళ ఉన్న ప్రదేశాన్ని తక్షణమే గుర్తించి సహాయం అందించగలదు. నేరం నివేదిక వేధింపు, లైంగిక దాడి, ఎవరైనా శారీరకంగా హాని కలిగించినప్పుడు, మహిళలు ఈ యాప్ ద్వారా నేరాన్ని అధికారులకు తెలియజేయవచ్చు.సమాచార అవగా హన - మహిళా హక్కులు, రక్షణ చట్టాలు, ప్రభుత్వ నిబం ధనల గురించి పూర్తి వివరాలు పొందవచ్చు.ప్రత్యక్ష పోలీస్ సహాయం - సమీపంలోని పోలీస్ స్టేషన్ సమాచారం, హెల్ప్ లైన్ నంబర్లను యాప్ లో పొందుపరుస్తారు.మహిళలు, బాలికలు, విద్యార్థినులు, ఉద్యోగినులు, గృహిణిలు అత్యవసర పరిస్థితుల్లో రక్షణ అవసరమైన వారు శక్తి యాప్ ద్వారా మరింత భద్రంగా ఉండగలరు, మరియు అత్యవసర సమయంలో పోలీస్ వారి యొక్క సహాయాన్ని పొందగలరని,మహిళలు, చిన్నారులు తమకు ఎదురయ్యే వివిధ పిర్యాదులు, ఇబ్బందులపై పోలీసు వారి సహాయం కొరకు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, మీకు అత్యవసరం అయినప్పుడు సిబ్బంది తక్షణమే స్పందించి డయల్ 112 కాల్స్ ను దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరవేస్తే పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి వారికి తక్షణ సహాయం, సహకారం అందిస్తారని, కావున శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు విజ్ఞప్తి చేశారు.

ఒక కుటుంబం - ఒక వ్యవస్థాపకుడు నినాదంతో జీవనోపాధి

- శ్రీ సిటీ డైరెక్టర్ సురేష్‌బాబు

విశాలాంధ్ర – చంద్రగిరి: ఒక కుటుంబం ఒక వ్యవస్థాపకుడు నినాదంతో జీవనోపాధి మెరుగు పరచటానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీ సిటీ డైరెక్టర్ సురేష్ బాబు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా శుక్రవారం 35 మందికి శ్రీ సిటీ ఆధ్వర్యం లో, ఏపీ ఎస్ఎస్‌డిసి, డిఆర్‌డిఏ, జిల్లా పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్, వారి యొక్క సహాయ సహకారాలతో యల్ యం వి డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సురేష్ బాబు, డైరెక్టర్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఏపీ ఎస్ ఎస్ డిసిఅర్ లోకనాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రత్యేక చొరవతో స్వర్ణ నారావారి పల్లి అభివృద్ధిలో భాగంగా జిల్లా కలెక్టర్ ఏపీ ఎస్ ఎస్ డి సి ద్వారా నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహి ంచి, అనంతరం వారికి బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక కుటుంబం ఒక వ్యవస్థాపకుడు అనే సంకల్పం ద్వారా వారి జీవనో పాధిని మెరుగుపరిచటానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అదేవిధంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు అవసరమైన మేరకు వారికి ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుంద న్నారు.ఈ శిక్షణకు విచ్చేసినటువంటి యువత అందరూ చక్కగా సృజనాత్మ శక్తిని పెంపొందించుకొని ఆర్థికంగా, సాంఘికంగా, నైపుణ్యాన్ని, తెలివితేటలను అభివృద్ధి పరచుకోవాలని కోరుతున్నామన్నారు. దీని ద్వారా వ్యవస్థాపకతతో పాటు పర్సనాలిటీని అభివృద్ధి చేసుకోవాలని, వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యానికి సంబంధించినటువంటి మెలకువలు అన్నీ కూడా నెల రోజులు పాటు నారావారిపల్లెలో శిక్షణలో నేర్పించి వారికి పెద్ద పెద్ద పరిశ్రమలో ఉపాధి అవకాశం కల్పించనున్న ట్లు చెప్పారు. సర్టిఫికెట్లు మరియు మహిళలకి ఉపాధి కార్యక్రమాలకు సంబంధించి అన్ని విధాలుగా సౌకర్యాలు అందించడం జరుగుతుం దన్నారు. సురేష్ బాబు మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి తమ అనుబంధ బ్యాంకులు ద్వారా రుణ సౌకర్యం అందరికీ ఇవ్వడానికి ఆమోదం తెలియజేశారు. చక్కగా నేర్చుకున్న వారికి ప్రోత్సాహాలు కూడా అందిస్తామని చెప్పారు.డిఆర్డిఏ ఏపీఎం గంగయ్య మాట్లాడుతూ స్థానికంగా నారవారి పల్లె,కందులవారి పల్లె, భీమవరం, శేషాపురంలో ఉన్నటువంటి ఎస్ఎస్‌జి సభ్యులకు అదేవిధంగా గ్రామంలో ఉన్నటు వంటి యువతకి ఈ అవకాశం ఏర్పాటు చేయడం జరిగిందని వివరిం చారు. కావున చక్కగా క్రమశిక్షణ త, అంకిత భావంతో అందరూ రోజు వచ్చి శిక్షణకు హాజరై నెల రోజులు పాటు బాగా నేర్చుకొని వారు కుటు ంబానికి భరోసాగా ఉంటూ, ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిటీ సిబ్బంది సీతారా మయ్య, మురళి,ఏపీ ఎస్ఎస్డిసి సిబ్బంది దిలీప్ తదితరులు పాల్గొన్నారు

నేడు స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

సమన్వయంతో అధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర – చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం ను స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవంగా ప్రకటించిందని,ఈ మాసం మూడో శనివారం పారిశుద్ధ్యం పరిశుభ్రతను పెంపొందించేందుకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ను అందరి భాగస్వామ్యంతో విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి మాసం మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల జిల్లా అధికారులు,ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు ,ఎంపీ డీఓల కు తమ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి మాసం ఒక ఇతివృత్తంతో కార్యక్రమాల నిర్వహణ చేపట్టడం జరుగు తున్నదని, శనివారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం- పునర్వినియోగ వస్తువుల ప్రోత్సాహం ప్రధాన అంశం గా కార్యక్రమాలు నిర్వహించాలన న్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణాలు ,గ్రామాలు, పారిశ్రామిక,వాణిజ్య ప్రాంతాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టల్ లు, అంగన్వాడీ కేంద్రాలు,మార్కెట్ లు,రైలు, బస్ స్టేషన్లు,జాతీయ రహదారులు,ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్ర మలు, మార్కెట్ యార్డులు,ప్రభుత్వ కార్యాలయాలు. పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పకడ్బందీగాచేపట్టాల న్నారు.మన రోజువారీ జీవితంలో స్వచ్ఛత అనేది భాగం కావాలనన్నారు.స్వచ్ఛత ప్రాముఖ్యతను తెలియ జేసేలా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం- పునర్విని యోగ వస్తువుల ప్రోత్సాహంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్ర మాలు, ర్యాలీలు వంటివిని ర్వహించాలన్నారుప్రతి గ్రామ,వార్డు సచివాలయ పరిధిలో ప్రజా ప్రతినిధులు,ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ దివస్ కార్యక్ర మాలు నిర్వహించా లన్నారు.ప్రతి శాఖలో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించా లని, ఇందుకు సంబం ధించిన వివరాలను స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రయాప్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అన్నిశాఖలజిల్లాఅధికారులు,ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

జనసేన పార్టీ మండల అధ్యక్షుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు

- పార్టీ ముసుగులో హవా - ఇసుక దందా సెటిల్మెంట్లు

- కూటమి ప్రభుత్వ నాయకులు హెచ్చరిస్తున్న వినని వైఖరి

విశాలాంధ్ర – గుడిపాల : జనసేన పార్టీ గుడిపాల మండల అధ్యక్షుడు రూప్ కుమార్ పై గుడిపాల పోలీస్ స్టేషన్ నందు ఎస్సీ,ఎస్టీ కేసు నమోదయింది ఎస్సై రామ్మోహన్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని నారగల్లు గ్రామపంచాయతీ కొత్తకోట ఆది ఆంధ్ర వాడకు చెందిన జగదీష్ భార్య సంధ్య అదే గ్రామానికి చెందిన మరో మహిళ వద్ద కొంత మేరకు నగదు రూపంలో అప్పుగా తీసుకోగా ఆ నగదులో సగభాగం తిరిగి చెల్లించి మిగిలిన నగదును కొద్దిరోజుల్లో తిరిగి చెల్లిస్తానని సంధ్య చెప్పగా అయితే ఈనెల 9వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో సంధ్య చెల్లించవలసిన మిగిలిన నగదు కోసం ఆమె ఇంటి వద్దకు రూప్ కుమార్ చేరుకొని సంధ్య అతని భర్త జగదీష్ ను వారి కులం పేరు చెప్పి దూషించి దుర్భాషలాడినట్లు అంతేకాకుండా నగదును వడ్డీతో సహా తిరిగి చెల్లించకపోతే చంపుతానని బెదిరించినట్లు బాధిత మహిళ సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు జనసేన అధ్యక్షుడు రూప్ కుమార్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. పార్టీ ముసుగులో ఇసుక దందా... జనసేన పార్టీ పేరు చెప్పుకుంటూ పార్టీ ముసుగులో రూప్ కుమార్ ఇసుక దందాకు పాల్పడుతున్నట్లు సమాచారం పేద ప్రజల కోసం ఉచిత ఇసుకను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ ఇసుకను సమీపంలోని తమిళనాడుకు తరలిస్తూ కూటమి ప్రభుత్వ ఆశయాలను అడియాశలు చేస్తూ కూటమి ప్రభుత్వ నాయకులు పలుమార్లు హెచ్చరించిన వినని వైఖరి పార్టీకి చెడ్డ పేరు తెస్తున్న ఇలాంటి వ్యక్తులపై అటు చట్టపరంగా ఇటు పార్టీ పరంగా ఎలాంటి చర్యలు ఉంటాయో వేచి చూడాల్సిన అవసరం ఉంది.

ఎస్వీయూలో త్వరలో జర్మని భాష అభ్యసనా కేంద్రం

విశాలాంధ్ర –తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు ఎస్వియూ ఇంజనీరింగ్ కళాశాల "స్టడీ వింగ్స్ ఓవర్సీస్ సంస్థ" సహకారంతో జర్మని భాష అభ్యసన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ ఈ సందర్భంగా ఉప కులపతి కార్యాలయంలో స్టడీ రింగ్స్ సంస్థ ప్రతినిధులు వర్సిటీ వి.సి. అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడులలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విసి, రిజిస్ట్రార్ లు మాట్లాడుతూ జర్మనిలో విద్యా, ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రం ప్రభుత్వం కూడా దీనిపైన దృష్టి కేంద్రీకరిం చిందన్నారు. ఇందు కొరకు వర్సిటీ నందు "స్టడీ వింగ్స్ టు ఓవర్సీస్" సంస్థ సహకారంతో జర్మనీ అభ్యసన కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టడీ వింగ్స్ సంస్థ ప్రతినిధులు నరేంద్ర రెడ్డి, వల్లేరు సుకన్య, అధ్యాపకులు, ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.